रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

विभाग II अनुभाग
राजभाषा ...
डा. स. .........
तारीख.........

[Price : Rs. 43-00 *Paise*
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

पाधिकार से पकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड,१३ |
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రోసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సీ, బుద్ధి మాంధ్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రోసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత స్వాతంత్ర్య - పాకిస్థాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952

(1952 లోని 9వ చట్టము)

(23 ఫిబ్రవరి, 1952)

**భారతదేశమునందలి ఒక ప్రభుత్వముపై పాకిస్థానులోని న్యాయస్థానములచే చేయబడిన కొన్ని డిక్రీలను, ఉత్తరువులను ప్రభావరహితము చేయుటకై, మరియు అట్టి డిక్రీలను, ఉత్తరువులను పొందిన వ్యక్తులకు ప్రత్యామ్నాయ ప్రత్యుపాయమును సమకూర్చుటకైన చట్టము**

పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. ఈ చట్టమును భారత స్వాతంత్ర్య-పాకిస్థాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో "ఈ చట్టము వర్తించునట్టి డిక్రీ" అను పదబంధమునకు- నిర్వచనము.

(i) భారత స్వాతంత్ర్య (శాసనిక ప్రొసీడింగుల) ఉత్తరువు, 1947 యొక్క 4వ అనుచ్ఛేదములోని ఖండము (3) నందు గాని; లేక,

(ii) ఉన్నత న్యాయస్థానముల (బెంగాల్) ఉత్తరువు, 1947 యొక్క 13వ అనుచ్ఛేదములోని పేరా (5) లేక పేరా (6) నందుగాని; లేక

(iii) ఉన్నత న్యాయస్థానముల (పంజాబ్) ఉత్తరువు, 1947 యొక్క 13వ అనుచ్ఛేదములోని పేరా (4) లేక పేరా (6) నందు గాని

నిర్దేశింపబడి పాకిస్థానులోని ఒక న్యాయస్థానముచే, భారతదేశములోని ఒక ప్రభుత్వముపై దాయిత్వమును లేక బాధ్యతను విధించుచు ఇదివరలో ఒసగబడిన లేక ఇకముందు ఒసగబడనున్న తీర్పు, డిక్రీ లేక ఉత్తరువు అని అర్థము.

3. 2వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ఉత్తరువులలో ఏమియున్నప్పటికిని, భారతదేశములోని ఏ న్యాయస్థానముగాని ప్రాధికారిగాని ఈ చట్టము వర్తించునట్టి ఏ డిక్రీనైనను, ఆ డిక్రీ భారతదేశములోని ఒక ప్రభుత్వముపై దాయిత్వమును లేక బాధ్యతను విధించుమేరకు అమలుపరచరాదు. పాకిస్థాన్ డిక్రీలకు భారతదేశములో ప్రభావము లేకుండుట.

4. భారత కాలపరిమిత చట్టము, 1908 యొక్క 3వ పరిచ్ఛేదములో ఏమి యున్నప్పటికిని, ఈ చట్టము వర్తించునట్టి డిక్రీ ఒసగబడిన వ్యక్తి ఎవరైనను, ఈ చట్టము ప్రారంభమైనప్పటి నుండి ఒక సంవత్సరము లేక డిక్రీ తేదీ నుండి ఒక సంవత్సరము ఈ రెంటిలో ఏది తరువాత వచ్చునో ఆ లోపల అట్టి డిక్రీకి ఏ వ్యాజ్య కారణము ఆధారమో ఆ వ్యాజ్య కారణము ఆధారముగా ఒక క్రొత్త దావాను, లేక ఇతర శాసనిక ప్రొసీడింగును తేవచ్చును, మరియు దావా వేయవలసిన స్థానమును ఈ చట్టము వర్తించునట్టి డిక్రీపొందిన వ్యక్తి భారత దేశములో క్రొత్తగా ప్రొసీడింగు ప్రారంభించే హక్కు.

గూర్చి సివిలు ప్రక్రియా స్మృతి, యొక్క 20వ పరిచ్ఛేదములోనైనను, ఏ ఇతర శాసనములోనైనను లేక ఏదైన కరారులోనిదైనను తద్విరుద్ధముగా ఏమియున్నప్పటికిని, ఇతర విషయముల ననుసరించి అట్టి దావాను లేక శాసనిక ప్రొసీడింగును విచారణ చేయుటకు సమర్థతగల ఏ న్యాయస్థానము యొక్క అధికారితా పరిధి స్థానిక హద్దులలో, దానిని తెచ్చు వ్యక్తి, స్వచ్ఛందముగా నివసించుచున్నాడో లేక వ్యాపారము కొనసాగించుచున్నాడో లేక స్వయముగా లాభమునకై పని చేయుచున్నాడో, అట్టి ఏ న్యాయస్థానమునందైనను ఆ దావాను, లేక శాసనిక ప్రొసీడింగులను తేవచ్చును.

5. 1951 యొక్క 6వ అధ్యాదేశము రద్దు చేయబడినది.